క్లుప్తంగా

తపాలా ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

హుజూరాబాద్: హుజూరాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట పీజేసీఏ పిలుపు మేరకు మంగళవారం హుజూరాబాద్ తపాలా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగుల ప్రయోజనాలకు నష్టం చేసే చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళన దశలవారీగా చేస్తామన్నారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప తిరుమల్‌రెడ్డి సేవలు అభినందనీయం



సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్లు, నాయకులు

హుజూరాబాద్: మాజీ కౌన్సిలర్ ప్రతాప తిరుమల్‌రెడ్డి సేవలు అభినందనీయమని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కొనియాడారు. మంగళవారం తిరుమల్‌రెడ్డి వివాహోవార్షికోత్సవం సందర్భంగా తన స్వగృహంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పలువురు మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు దంపతులను శాలువాతో సత్కరించారు. వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన దృష్టికి వచ్చిన ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కళ్లెపెల్లి రమాదేవి, అపరాజా ముత్యంరాజు, కొయ్యాడ కమలాకర్ గౌడ్, యూత్ నాయకుడు విడపు అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న దాత

గంగాధర: మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి, నాగలింగేశ్వరస్వామి దేవాలయాల నిర్మాణానికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేశ్ విరాళం ప్రకటించారు. మంగళవారం రూ.25 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశాడు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న రాజయ్య

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన అనంతరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు మంజూరైంది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం గ్రామశాఖ అధ్యక్షుడు రాగ రాజయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంగు వేణు, మహంకాళి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులు

గంగాధర: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే కుంగుఫూ పోటీల్లో మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్.నందిత్, పి.తేజ బంగారు, అశీష్ కాంస్య పతకం సాధించగా విద్యార్థులను కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయులు అభినందించారు.

27 ట్రాన్స్‌పోర్టు వాహనాలు సీజ్

తిమ్మాపూర్: రోడ్డు పన్ను చెల్లించకుండా తిరుగుతున్న ట్రాన్స్‌పోర్టు వాహనాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు కొరడా ఝులిపించారు. మంగళవారం 27 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఏడాదిగా రోడ్డు ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని యాదవులపల్లిలో పంచముఖాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు రెండు రోజు వైభవంగా జరిగాయి. మాజీ సర్పంచ్ దుండ్ర నీలమ్మ రాజయ్య ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో పంచముఖ ఆంజనేయుడికి పురోహితుడు అచ్చు భాస్కరాచార్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుండ్ర నీలమ్మ రాజయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు సందబోయిన కుమార్, ఉపాధ్యక్షుడు కసాడి కొండయ్య, ప్రధాన కార్యదర్శి లెంకల మహేశ్, పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ సౌజన్యంతో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టనున్నామని, రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని, కందులను శుభ్రం చేశాకే మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు. కార్యక్రమలో పీఏసీఎస్ సీఈవో క్లెం తిరుపతిరెడ్డి, శ్రావణ్‌కుమార్, సాయిరాం, తిరుపతి, గంగబాబు, రంగస్వామి, శంభయ్య, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోళ్లు ప్రారంభిస్తున్న అధికారులు

స్కూల్‌కాంప్లెక్స్ సమావేశం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాంఘికశాస్త్ర టీచర్ల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సాంఘికశాస్త్రంలో విశేష కృషి చేసి ఇదే నెలలో ఉద్యోగ విరమణ చేయనున్న పచ్చునూర్ పాఠశాల టీచర్ దివాకర్, రాజాపూర్ టీచర్ ఇంద్రను సహచర ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, రవీందర్, సంపత్, రమేశ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్‌రావుదేశ్‌ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

వీణవంక: మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతిరెడ్డి, మాదాసు సునీల్, సతీశ్, రశీద్, మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండాల్‌రెడ్డి, మద్దుల ప్రశాంత్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్యకు మంగళవారం మున్సిపల్ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలను వేయాలని, విలీన గ్రామాల కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు రావడంలేదని, గతేడాది మే లో ముఖ్యమంత్రి కార్మికులకు వెయ్యిరూపాయల ఇస్తామన్న హామీ ఇంకా నెరవేరలేదన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ క్లియర్ చేయాలని, మార్చి 4న సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని, ప్రభుత్వం సమస్యలు తీర్చకుంటే సమ్మెకు వెనుకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎండీ అజ్జు, ఉపాధ్యక్షుడు ఆర్ సరోజన, కోశాధికారి రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, సభ్యులు సులోచన, కుమార్, సతీష్, మహేశ్, భాగ్య పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



విద్యార్థుల క్షేత్ర సందర్శన

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. చొప్పదండి జవహర్ నవోదయ పాఠశాల, కోటిలింగాల, పొలాస వ్యవసాయ కళాశాల, జేఎన్టీయూ కళాశాలలను సందర్శించారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా విద్యార్థులకు ఉచిత పర్యటన చేయించామని పర్యటనతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహంతో పాటు సమాజంపై అవగాహన పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు డి. శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు జాగ్రత్తగా వినియోగించాలి

ఎక్సైజ్ ఎస్‌ఐ భారతి

మానకొండూర్: విద్యార్థులు సెల్‌ఫోన్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, చదువు పూర్తయ్యే వరకూ సెల్‌ఫోన్ దూరంగా పెట్టడమే మంచిదని తిమ్మాపూర్ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ భారతి సూచించారు. మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎక్సైజ్, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన, సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ ప్రయోజకులు కావాలని, ఎవరైనా మాదకద్రవ్యాలు ఉపయోగిస్తున్నటు తెలిస్తే ఉపాధ్యాయులకు, తెలియజేయాలని మీ పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. శిశుసంక్షేమశాఖ అధికారి సంపత్ మాట్లాడుతూ... విద్యార్థులు సెల్‌ఫోన్‌ను ఏమేరకూ వినియోగించుకోవాలనేది విద్యార్థులకు తెలియజేశారు. డౌన్లోడ్ చేసే ప్రతి ఆప్ చాలా సంక్లిష్టంగా ఉంటుందని, ప్రతి దానికి పర్మిషన్ ఇస్తూ, వెళ్తే మీకు సంబంధించిన ఫొటోలు ఇతరులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తారని, పిల్లలు ఫోన్ వాడొద్దని హితవు పలికారు. పిల్లలు యాప్‌లు డౌన్లోడ్ అంటూ, స్టేటసులు పెట్టకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్. సుదర్శనం, టీచర్లు, వీరాచారి మురళీకృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ భారతి

కష్టపడి చదివితేనే భవిష్యత్

చిగురుమామిడి: విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని, మత్తుపదార్థాల బారినపడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మహిళా, శిశుసంక్షేమశాఖ అధికారులు కవిత, శైలజ కోరారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లకు బానిసలు కావొద్దని, సోషల్‌మీడియాలో వచ్చే కథనాలతో మోసపోవద్దన్నారు. గుట్కా, ఆన్‌లైన్ వీడియోగేములు, గంజాయిలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్షిత్‌కౌర్, ఉపాధ్యాయులు సరిత, ఝాన్సీ, పావని, లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి కవిత

విచారణ పేరుతో పోలీసులు కొట్టారు..

గన్నేరువరం: కేసు నిమిత్తం సోమవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిచి ఎస్సై నరేశ్ కొట్టాడని గన్నేరువరానికి చెందిన అచ్యుత్‌గౌడ్ ఆరోపించాడు. గాయాల బాధ భరించలేక మంగళవారం కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేరినట్లు తెలిపాడు. దీనిపై ఎస్సై నరేశ్‌ను వివరణ కోరగా ఆదివారం రాత్రి అచ్యుత్ మద్యంతాగి స్నేహితులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేయగా 139 వచ్చినట్లు తెలిపారు. సోమవారం వారిని కౌన్సెలింగ్‌కు పోలీస్‌స్టేషన్‌కు రప్పించి, అనంతరం ద్విచక్ర వాహనం, ఫోన్ ఇచ్చి పంపించడం జరిగిందని వెల్లడించారు.





మానకొండూర్: మండల కేంద్రంలోని సురక్షిత మంచినీటి ట్యాంకు సమీపంలో మురుగు నీరు నిలుస్తోంది. దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమ్మలు వృద్ధిచెందుతున్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రజలు రోగాలబారిన పడకముందే మురుగు నీటి సమస్యను తొలగించాలని ప్రజలులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రేవంత్‌రెడ్డి, కార్యదర్శి, మానకొండూర్, సెల్ నంబర్: 9885161773

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సేవాలాల్ చిత్రపటానికి నివాళి



సేవాలాల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సంత్‌శ్రీ సేవాలాల్ జయంతిని నియోజకవర్గ స్థాయి అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వి.శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల అధికారులతో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. సేవాలాల్ హిందూ ధర్మ గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుబావుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు రాజేశ్వరి, భాస్కర్, ఎంపీడీవో వరలక్ష్మి, డీటీ సమ్మయ్య, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యమివ్వాలి

చొప్పదండి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ కోరారు. పట్టణంలో బీజేపీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. బీఆర్ఎస్‌కు అభ్యర్థి కరువయ్యారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల కోసం పోరాడిన చరిత్ర కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌దేనని అన్నారు. పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, కోటేశ్, శ్రీనివాస్, కల్యాణ్, సంపత్, రాజేందర్, రాజు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలో అంజిరెడ్డికి మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగుల గొంతుకై ప్రశ్నించే బీజేపీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, యాంసాని శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, ఉయ్యాల సంజీవరెడ్డి, అంకతివాసు, గంట సంపత్, కొలిపాక వెంకటేశ్, వెంకటేశ్, ఉమాశంకర్, రాము పాల్గొన్నారు.

గన్నేరువరం: అంజిరెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్ల గీతారెడ్డి కోరారు. మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలో ప్రచారం చేపట్టారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వప్న, గాజుల స్వప్న, తిరుపతి, శివ, భువనేష్, ప్రకాష్, సంపత్‌కుమార్, అనిల్, పర్శరాం, మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఇల్లందకుంట: అంజిరెడ్డిని గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. మండలంలోని సిరిసేడు కనగర్తి, టేకుర్తి, మల్యాల గ్రామాల్లో రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ రాంగోపాల్ రెడ్డి, ఇన్‌చార్జి ఎర్రబెల్లి సంపత్‌రావు హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అంజిరెడ్డి అని, నిరుద్యోగల కోసం ప్రశ్నించే గొంతుకగా ఉంటాడని అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ ఇన్‌చార్జి అబ్బిడి తిరుపతిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాంబాబు, ప్రబారీలు రమేశ్, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి, రావుల అశోక్, కనుమల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఏడాదిలో ప్రభుత్వం 55 వేల పైచీలుకు ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ ఇచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి విద్యాసంస్థల పేరునే ఇంటిపేరుగా మార్చుకున్నారు. పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో నిరుద్యోగులకు ప్రయోజనం జరగలేదన్నారు. ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు.


సైదాపూర్: మండల కేంద్రమైన వెన్కెపల్లి–సైదాపూర్ జంట గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థి గెలిస్తేనే పట్టభద్రుల సమస్యలు తీరుతాయని, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు వస్తాయన్నారు.

శంకరపట్నం: నరేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. నరేందర్‌రెడ్డికి విద్యావంతులు, మేధావులు, పట్టభ ద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. మతతత్వ బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి తెలిపారు. మండలంలోని కేశవపట్నంలో మంగళవారం మాట్లాడారు. శాసన మండలి ఎన్నికల్లో లౌకిక శక్తులను గెలిపించాలని, బీజేపీ ని ఓడించాలని కోరారు.

కేంద్ర బడ్జెట్‌ను వెంటనే సవరించాలి

కరీంనగర్: కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శులు మిల్కూరి వాసుదేవ రెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జూపాక శ్రీనివాస్ విమర్శించారు. వామపక్ష పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు తీవ్ర అన్యా యం చేసిందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోత విధించారని మండిపడ్డారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రైవేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలనుకోవడం దారుణమన్నారు. కేటాయింపుల్లో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. నిధులు తెస్తారో లేక రాజీనామా చేస్తారా వారే ఆలోచించుకోవాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఁత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎస్.సంపత్, రమేశ్,నాగమణి, జి.రాజేశం, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజు, మల్లమ్మ, బుచ్చన్నయాదవ్, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ప్రసాద్, ఎం.మారుతి జి.మల్లేశ్, అజయ్ పాల్గొన్నారు.

సమస్యలపై అవగాహన ఉన్నవారికి ఓటేయాలి



హుజూరాబాద్‌లో ప్రచారం చేస్తున్న ప్రసన్న హరికృష్ణ అభిమానులు

హుజూరాబాద్: కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు ఓటేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రులు ఎదురుకుంటున్న సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాన్నారు. కార్యక్రమంలో గొడిశాల రమేశ్, డివిజన్ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గద్దెపాక కుమార్‌రాజా, మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్ విస్తృత ప్రచారం నిర్వహించారు.